తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
06 మే 2025
పేజీలు : 08
Follow :

# భూ సమస్యల పరిష్కారానికే 'భూభారతి'

● వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ ప్రతినిధి, మే 5 ( జనం సాక్షి): భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యల పరిష్కారం చేసుకోవచ్చని అన్నదాతల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తెచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లోని,బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్షన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా వారు భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి మిగతా 9లో..



## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ములుగు ప్రతినిధి, మే 05(జనంసాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను మిగతా 9లో..



## ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్,మే5(జనం సాక్షి)ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రజల విజ్ఞప్తులు ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ,విద్య,వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూసమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల అంశాలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, శాఖలవారీగా పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా సిద్ధం చేయాలని,రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన తక్షణమే పూర్తిచేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమయానికి పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణిలో 91005 77132 నంబరుకు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కూలిన పిల్లర్‌ను చూపి నీళ్లెండబెతున్నరు

● కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవాలపై బిఆర్ఎస్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం





**కాళేశ్వరం, మే 05,( జనం సాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టు అవాస్తవాలపై, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం లో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధాలు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఎలా ప్రచారం చేశారో మనం కూడా ప్రజల కోసం, రైతుల కోసం కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియచెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్, స్థానిక మంత్రి అయిన శ్రీధర్ బాబు నమ్మిన ప్రజలను నట్టేట ముంచుతుండని అన్నారు. చిన్న కాళేశ్వరం వల్ల 40,000 ఎకరాలకు నీళ్లు రావాలన్న మేడిగడ్డ బ్యారేజే ముఖ్యం అని అన్నారు. ఒక పిల్లర్ సాకు చూపించి రైతులను ఎండబెడుతున్న కాంగ్రెస్ పార్టీ నీతిని దుయ్యబట్టారు. చిన్న కాళేశ్వరం పనులకు ప్రజలను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు శ్రీధర్ బాబు రైతులపై మొసలి కన్నీరు కార్చి అధికారంలోకి రాగానే పోలీస్ జులుం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. శ్రీధర్ బాబు ఏం చెప్తే సీఎం రేవంత్ రెడ్డి అదే చేస్తా అంటున్నాడు కదా మరి ప్రాజెక్టు గురించి సీఎంకు చెప్పి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి జీవం లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు అపర భగీరథ ప్రయత్నం అని అన్నారు. తలాపున పారుతుంది గోదారి మా చేను మా చేలక ఎడారి అన్నట్టుగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అదే పరిస్థితి తెచ్చిందని అన్నారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ముందుచూపు కలిగిన రైతు నాయకుడు కేసీఆర్ అని అన్నారు. వ్యవసాయం విలువ తెలియని సీఎం మనకు ఉన్నాడు కనుక నిండుకుండలా ఉండాల్సిన గోదావరి ఎండిపోయి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి రైతు విలువ తెలిసిన కేసీఆర్ ను మరల ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ భారతదేశ దిక్సూచి అయిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కేసీఆర్ కు పేరు వస్తుందని ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పిల్లర్ను రిపేరు చేయకుండా లక్ష కోట్ల అవినీతి అంటూ ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి ఇచ్చిన ప్రాజెక్టు పై అవాకులు చివాకులు పేలుతున్నారని అన్నారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ విమానాలలో తిరిగిన నీటిపారుదల శాఖ మంత్రికి నీటి గురించి తెలియదని ఎద్దేవా చేశారు. అవగాహన లేకుండా కేసీఆర్ ను తిట్టి పొద్దు గడుపుతున్నారని అన్నారు. నీటిపారుదల నీ పనులు వి ప్రకాష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని అన్నారు. నిజాం రాజుల కాలంలోనే గోదావరి ఆనకట్ట కట్టి నీటిని తెలంగాణలోని వ్యవసాయానికి అందించాలని ప్రణాళిక రూపొందించారని తెలిపారు. మేడిగడ్డలోని పిల్లర్ కుంగిన మూడు రోజుల తర్వాత మీటింగ్ పెట్టి నిపుణులను పెట్టి కారణాలు వెలికి తీస్తామన్నారు కానీ ఇప్పటివరకు కారణాలు తెలియలేదా ?అని అడిగారు. కాలేశ్వరం కూలేశ్వరం అంటూ ప్రచారం మొదలు పెట్టారని బ్యారేజీలు కట్టాక ఏ బ్యారేజీ అయినా రిపేర్ రాకుండా ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి పెట్టిన టిఆర్ఎస్ పార్టీని విమర్శించడమే వారి పని అని పెద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డను రిపేరు చేయదు అని ప్రజలు ఇంకా మూడున్నర సంవత్సరాలు మిగతా 9లో..

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం
- కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి
- ఆదివాసీల ప్రాణాల హణనాన్ని కాపాడాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదులి
- ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్యలి




**పరకాల, మే 5 (జనంసాక్షి):** మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురే ష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొముర య్యలు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయ కుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మో హన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరు ద్ధం గా,ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపు తున్నారని ఆరోపించారు.మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడు తున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వా రానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.మావోయిస్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రె గుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్మల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ దేవేందర్ రావు



**చెన్నూర్,మే ,5 (జనంసాక్షి):** పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని పట్టణ సీఐ దేవేందర్ రావు ప్రారం భించారు. ఈ సందర్భంగా జాడే రాజేందర్ మాట్లాడుతూ తమ తోటి యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని నాయనమ్మ తాతయ్యల జ్ఞాప కార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అదేవిధంగా కోటపల్లి, చెన్నూరు, జైపూర్ మండలాల ప్రజలు నియో జకవర్గ కేంద్రమైన చెన్నూరు అనేక పనులు నిమిత్తమై వస్తు పోతూ ఉంటారని తీవ్ర ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కు లు, కార్యకర్తలు ,కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల, మే 5 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం మొగి లిచెర్ల శివారులో ఆదివారం రాత్రి జరిగిన అ గ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఉద యం సందర్శించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న చేలు, ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ఓదార్చారు .అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తూ జరి గిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతుల కు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహు తయ్యాయనీ,సుమారు 40 ఎకరాలకు మం టలు విస్తరించి రూ.20లక్షల విలువచేసే పంట బూడిద అయిందన్నారు. ఆరుగాలం కష్టం చేస్తే చేతికి వచ్చిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉం టుందో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ప్ర భుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాద నీ,ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నా రు.ఇంత పెద్ద అగ్నిప్రమాదం జరిగితే ఇంత వరకు వ్యవసాయ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించలేదని రైతులు వాపోతు న్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయా ంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని అన్నారు.రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుతెరిచి అగ్నిప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలు వివరాలు సేకరించి ఆ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమా ండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే కలాల శ్రీనివాస్

తాజా మాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** అభివృద్ధి అం టేనే కలాల శ్రీనివాస్‌కు పెట్టింది పేరని జిల్లాకేం ద్రంలోని విద్యానగర్ కాలనీకి చెందిన కాలనీ వాసు లు అంటున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాలనీ పై ఎప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ అభి వృద్ధి కార్యక్రమాలను చేపడుతూ కాలనీ వాసుల ఆదరాభిమానాలు చూరగొంటూ ముందుకెళ్తున్న తాజా మాజీ కాంగ్రెస్ పార్టీకి చెందిన విద్యానగర్ కాలనీకి చెందిన కలాల శ్రీనివాస్ ను సోమవారం కాలనీ వాసులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి గురించే ఎప్పుడు పరి తపించే మంచి మనసున్న ప్రజా ప్రతినిధి ఈ తాజా మాజీ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ అని తెలిపారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే నాయ కుడు ప్రతీ వార్డులో ఉండాలని ఆకాంక్షించారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గ మా జీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం రోజున నియోజకవర్గంలోని వివిధ కుటుంబాలను పరామ ర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గోపగాని దేవేందర్, పండుగ మధులను పరామర్శించారు. ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు నన్నబోయిన సాం బయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. పరకాల మండలం మల్లక్కపే ట గ్రామానికి చెందిన ఎండే బాబురావు ఇటీవల మ రణించగా బాబురావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కు న్నారు. కార్యకర్తల కుటుంబాలకు అం డగా ఉంటానని తె లిపారు. ఈ కార్య క్రమంలో బిఆర్ ఎ స్ నాయకులు, కా ర్యకర్తలు, నాయ కులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలని ఒగ్గు కథ



నడికూడ, మే 5 (జనంసాక్షి): నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు నర్ర సతీష్ యా దవ్ బృందం చే ఒగ్గు కథ పాట ద్వారా ప్రచారం నిర్వహించారు.నర్ర సతీష్ యాదవ్ సామాన్య జనాల మనసుకు అతుక్కు పోయే విధంగా ప్రభుత్వ పాఠ శాలల యొక్క ప్రత్యేకతలను ఒగ్గు కథ రూపంలో వివరించారని, చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ఆ పాఠశాల యొక్క ప్రత్యేక తలను తల్లిదండ్రులకు ఒగ్గు కథ పాట ద్వారా తెలియచేయడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపారు. సామాజిక మా ధ్యమాల ద్వారా బడిబాటను ప్రచారం చేస్తున్న చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులను, ఉపాధ్యాయ బృందమును,ఒగ్గుకథ కళాకారుడు న ర్ర సతీష్ యాదవ్ ను అతని బృందాన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృ ద్ధికి చేస్తున్న కృషి ని నడికుడ మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు అభినందించారు.

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన టిఈఏ ఉద్యోగులు



**నడికూడ, మే 5 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గా పూర్తి బాధ్యతలు స్వీకరించిన మేన శ్రీనును తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. అడిషనల్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో తెల ంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్, ఈసీ రజనీకాంత్, పిఆర్ క్లాస్ ఫోర్త్ మహిళా అధ్యక్షురాలు దూడపాక సరిత, ప్రధాన కార్యదర్శి వనజ కుమారి, కోశాధికారి బొచ్చు ప్రభ, జ్యోతి, సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు సుస్థిర వ్యవసాయాన్ని అందించాలి

- ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**పరకాల, మే 5 (జనంసాక్షి):** రైతులు అవసరం మేరకే రసాయన ఎరువుల ను వినియోగించి, ఖర్చులను తగ్గించి, సాగునీటిని ఆదా చేయడం వంటి పద్ధతులతో రాబోయే తరాలకు సుస్థిర వ్యవసాయాన్ని అందించాలని పరకా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. సోమ వారం రోజున పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రి కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవే త్తలు రైతుల అవగాహన సదస్సు లో ముఖ్యఅతిథిగా రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగారైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడ కం, సాగుఖర్చును తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం ,రైతు సోదరులకు రసీదులను భద్రపరుచుకోవడం ,పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు ,చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. వెంకటాపూర్ గ్రామంలోని వివి ధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసా య శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు ,డాక్టర్ కే .స్వాతి, వ్యవసాయ విస్తరణా ధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటా పూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి





- ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
- టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించండి

**వరంగల్ ఎంజీఎం, మే 5(జనంసాక్షి):** ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా డీసిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించి ప్రధాన నాల పనులను వారంలోగా పూడికతీత పూర్తి చేయాలని ఇందుకు సంబంధించి శానిటేషన్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన చాలా ఫిర్యాదులు పదే పదే పునరావృతం అవుతున్నాయని సరైన పరిష్కారం చూపక పోవడం వల్ల మళ్ళీ అవే ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పక్కగా అరికట్టాలని, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం లో భాగం గా ప్రక్రియ పూర్తి అయిన దరఖాస్తు దారులకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. ఇంజనీరింగ్ 28,హెల్త్ సానిటేషన్ 11,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)9,టౌన్ ప్లానింగ్44,మంచినీటి సరఫరా7, హార్టికల్చర్1,సాధారణ విభాగము1..మొత్తంగా 101 వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్, రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):** రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామపంచాయతీలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతలకు అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎమ్మెల్యే వివరించారు. వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు, అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు, రకాలపై శిక్షణతో పాటుగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ కల్పన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోర్డినేటర్ శివకృష్ణ, శాస్త్రవేత్తల బృందం, బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, బెల్లంపల్లి హార్టికల్చర్ ఆఫీసర్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.


# మార్క్స్ గొప్ప సిద్ధాంత కర్త



**పాలకుర్తి, మే 05 (జనంసాక్షి):** దోపిడి నుంచి ప్రజలను విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ అందించాడని సీపీఐ(ఎం-ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజు సాంబయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కారల్ మార్క్స్ జయంతి సం దర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. ప్రపంచ మానవాళి విముక్తికి మార్క్సిజమే ప్రత్యామ్నా యమని అన్నారు. ప్రపంచ గతిని మార్క్సిజమే మార్చి వేసిందని అన్నారు. దేశంలో ఫాసిస్టు శక్తుల చేతిలో పరిపాలన ఉందని విమర్శించారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అనంతోజు రజిత, జీడి సోమయ్య, మాంకాళి, కొనకటి కలింగరాజు, సారయ్య, శ్రీనివాస్, బాబూ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి చంద్రమౌళి మరణం తీరని లోటు

- వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ, మే 05(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లెపల్లి చంద్రమౌళి ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. చంద్రమౌళి హఠాన్మరణం చెందడం కాంగ్రెస్ పార్టీకి,వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో చంద్రమౌళి పార్థివ దేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి అకాల మరణం మనసును ఎంతో కలిచివేసిందనీ చంద్రమౌళి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య,ఎన్ఎస్ ఆర్,ఇప్పకాయల నరసయ్య, పున్నం రవి, రవీందర్ రెడ్డి,బిక్షపతి వీరబ్రహ్మం పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించి అండగా నిలిచిన

- కోడూరు శివకుమార్ గౌడ్




**బచ్చన్నపేట మే 5 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన కూరాం వెంకటయ్య రైతుకు చెందిన ఆవును పిచ్చి కుక్కలు కలిసి చంపాయి విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయంగా 500 రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసాను ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కోపురపు సిద్ధారెడ్డి. యాట రామచంద్రయ్య. కురాం బాలయ్య. పట్నంశెట్టి భద్రయ్య.తేలు కిష్టయ్య. యాట మహేందర్.యాట శ్రీనివాస్. చెక్క కనకయ్య పాల్గొన్నారు.

## ఘనంగామాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**గణపురం, మే 05 (జనంసాక్షి) :** గణపురంమండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించిన గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, నిండు నూరేళ్ళు ప్రజా సేవలో, ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పనిచేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలు సాని లక్ష్మినరసింహా రావు, బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, నాయకులు బైరాగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, మాజీ సర్పంచులు బీఆర్ఎస్ యూత్ నాయకులు, ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా కీసరి సాంబరాజు



**చెన్నారావుపేట, మే5 (జనంసాక్షి):** బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా కీసరి సాంబరా జును నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు తెలిపారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కీసరి సాంబ రాజును మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు సోమవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నల్లబెల్లి, మే 05 (జనంసాక్షి): మండలంలోని నాగరాజు పల్లె, లెంకాలపెల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఏపీఎం సునీత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినిగం చేసుకో వాలన్నారు. పండిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని, ప్రభు త్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల నాయకులు పూల్ సింగ్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, అజ్మీర తిరుపతి,మామిళ్ళకుమారస్వామి,సింగిరెడ్డి రవి, కొలిపాక రఘుపతి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు



**చిట్యాల మే 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం సామాజిక హాస్పిటల్ లో రోగులకు, సిబ్బందికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభ క్రాంతి కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్రావు, బైరం భద్రయ్య, దామెరవేన నారాయణరావు, జంబుల తిరుపతి, చేరాల సదానందం, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు మురారి తిరుపతి, మండల నాయకులు పాండ్రాల వీరస్వామి కాట్రేవుల కుమార్, చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, దామెర రాజు, ఆరెపల్లి సమ్మయ్య, ల్యాదె శివాజీ, వీణవంక శ్రీదేవి , ఆనందం, పిట్టల రాజమౌళి ,రాము, కట్కూరి కుమార్, వేముల శ్రీను, రజిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.రామకృష్ణారావును సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన కె.రామకృష్ణారావును హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ఎమ్మెల్యే కలిసి, పూల బొకే అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## ములుగులోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ములుగు ప్రతినిధి, మే 05(జనంసాక్షి):** మంగళవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా ములుగు లోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ బి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు లోని జిల్లా పరిషత్ ఆఫీసు, ఎంపీడీవో ఆఫీసు, కొత్త పోలీస్ స్టేషన్, హనుమాన్ నగర్, గడిగడ్డ, ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్, బండారు పల్లి రోడ్డు, శివాలయం రోడ్డు, ఎస్పీ కాలనీ, గొల్లవాడ, కూరగాయల మార్కెట్, గ్రామ పంచాయతీ రోడ్డు మరియు బస్ స్టేషన్ ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించగలరని ఏఈ రవి కోరారు.

బస్సు సౌకర్యాలను భక్తులు వినియోగించుకోవాలి

## టిజి ఆర్టిసి వరంగల్ డిపో -2 మేనేజర్ వి.జ్యోత్స్న



**మంగపేట మే05(జనంసాక్షి):** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మే8 తేదీ నుండి 10 తేదీ వరకు భక్తులకు రవాణా సౌకర్యం కల్పించడం కొరకు ఏటూరునాగారం నుండి మల్లూరు దేవస్థానం వరకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం, నాగవల్లి కార్యక్రమాలకు మరిన్ని బస్సు సర్వీసులను కల్పిస్తూ ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు చొప్పున ఉదయం 7 గంటల నుండి బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని టిజి ఆర్టిసి వరంగల్ డిపో – 2 మేనేజర్ జ్యోత్స్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు బస్సు సర్వీస్ లను వినియోగించుకోవాలని వారు కోరారు.

## తాత్కాలికంగా జొన్నలు కొనుగోలు నిలిపివేత

**నెరడిగొండ మే5(జనంసాక్షి):** వాతావరణం మార్పుల వలన ఈ నెల మే6వ తేదీ నుంచి7వ తేదీ వరకు జొన్నలు కొనుగోలు నిలిపివేయబడునని పిఏసి ఎస్ సీఈఓ బారే నాగభూషణం పేర్కొన్నారు. శనివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని పిఏసి ఎస్ యందు గల జొన్నల కొనుగోలు కేంద్రంలో జొన్నలు అధిక మొత్తంలో నిల్వ ఉండటం, అంతేకాకుండా వాతావరణం మార్పుల వలన తేది 06/05/2025 నుండి 07/05/2025 వరకు జొన్నలు కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేయ బడును,మరలతిరిగి తేది 08/05/2025 నుండి షెడ్యూల్ ప్రకారం యాదవిధిగా కొనుగోలు కొనసాగుతోందని కావున రైతు సోదరులు ఇట్టి విషయంను గమనించి సహకరించగలరని పిఏసి ఎస్ సెంటర్ ఇంచార్జి బారే నాగభూషణం పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను స్మరించుకోవాలి : గుమ్మడి సోమయ్య



**మంగపేట మే05 (జనంసాక్షి):** దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను ప్రతి గ్రామ గ్రామాన స్మరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు జయరాంరెడ్డి అధ్యక్షతన కమలాపురం, మంగపేట, బోర్ నరసాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల ఇంచార్జీ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గుమ్మడి సోమయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించి భారత మాత నుదిటిన తిలకం దిద్దిన పోరాటవీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ అహింస అనే ఆయుధాన్ని చుకొని పోరాటం చేసి స్వతంత్రం వచ్చేదాకా పోరాడాలి ఆపలేదని వారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలకపాత్ర పోషించిన గుమ్మడి సోమయ్య తెలిపారు. అలాగే తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే సంవత్సర కాలంలోనే 58 వేల ఉద్యోగాలు యువతకు కల్పించి వారి భవిష్యత్తుకు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తుందని వారన్నారు. అలాగే దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేసి రికార్డ్ నెలకొల్పిందని గుమ్మడి సోమయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసికోల్లాసం పెంపొందించేందుకే సమ్మర్ క్యాంపులు

– మండల విద్యాశాఖ అధికారిణి సరళ



**చెన్నారావుపేట, మే5(జనంసాక్షి):** వేసవిలో విద్యార్థులకు మానసికోల్లాసం పెంపొందించేందుకే సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారిణి సరళ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరంను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో మానసికోల్లాసం ఆటల్లో నైపుణ్యం కోసం 15 రోజులపాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడ సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని నలుగురు వాలంటీర్లను కూడా నియమించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ ఎక్స్పరిమెంట్ అంశాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని విద్యార్థులందరికి పౌష్టికాహారమైన స్నాక్స్ అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళ బృందం సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు భాషామియ, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్, కళాకారులు తాళ్ల సునీల్, యోచన, గాదెపాక బాబు, పడిదం రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద సోమవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల కోరిక మేరకు దొంతుల లీలావతి–కొమురయ్య జ్ఞాపకార్థం అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు దాతల కోరిక మేరకు 335 వ సారి దొంతుల లీలావతి – కొమురయ్య జ్ఞాపకార్థం కొడుకు – కోడలు దొంతుల వేణుబాబు – శ్రీలత (యూఎస్ఏ) దంపతుల సహకారంతో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత మిత్రుడు శ్రీకాంత్, జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోలా గురుస్వామి,పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**– జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 16 పిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బాధితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## డంప్ యార్డ్ ను తక్షణమే ఎత్తివేయాలి



**నస్పూర్, మే 5, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని సిసిసి సింగరేణి పాఠశాలకు సమీపంలో గల ముక్కిడి పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న చెత్త డంప్ యార్డ్ ని తక్షణమే ఎత్తివేయాలని టీబీజీకేఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నస్పూర్ పట్టణ పరిధిలో గల మొత్తం చెత్తను దేవాలయం ఎదుట ఉన్న సింగరేణి స్థలంలో డంప్ చేసి నిప్పు పెడుతున్నారని తెలిపారు. దాని వల్ల వచ్చే పొగ, దుర్వాసన వల్ల డంప్ యార్డ్ కి సమీపంలోనే ఉన్న నస్పూర్ కాలనీ,షిర్కే,నాగార్జున,కొత్త నాగార్జున, ఆర్కే 5,కృష్ణ కాలనీ లలో నివసించే సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు అనేక రకాలైన శ్వాస కోశ వ్యాధులతోపాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం చెత్త డంప్ యార్డ్ ని మరొక ప్రదేశానికి తరలించి సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు





– పోలీసులతో యూత్ కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం

**పాలకుర్తి, మే 05 (జనంసాక్షి):** పాలకుర్తి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి వచ్చిన పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డగించారు. దీంతో యువజన కాంగ్రెస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటన సోమవారం మండల కేంద్రంలోని జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ అనుమాండ్ల ఝాన్సీరెడ్డిల సారధ్యంలో సాగిన ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. కాగా ఈ సమావేశానికి పలువురు యువజన నేతలు దేవరుప్పుల మండలం నుంచి హాజరయ్యేందుకు మండల కేంద్రానికి రాగా సమావేశ ఎంట్రీ గేటు వద్ద వారిని పోలీసులు అడ్డగించారు. తమను ఎందుకు అడ్డుకుంటు న్నారని సమావేశానికి రాకుండా అడ్డుకోవాలని ఎవరు మీకు చెప్పారని యువజన నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వివాదాస్ప దంగా వ్యవహరించే వారిని అడ్డుకునే హక్కు తమకు ఉందని అల్లర్లు కాకుండా చూడడమే తమ ఉద్దేశ్యమని పోలీసులు వారికి స్పష్టం చేశారు. ఝాన్సీరెడ్డితో విభేదాలు తలెత్తిన నేపథ్యంలో దేవరుప్పుల మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కృష్ణమూర్తి గౌడ్కు చెందిన అనుచరులు (కాంగ్రెస్) నాయకులు సమావేశానికి వస్తున్నారనే మందస్తు సమాచా రంతో సమావేశంలో గొడవలు జరుగకుండా వారిని పోలీసులు అడ్డుకున్నారు. యువజన నాయకు లను బయటికి పంపించిన అనంతరం సమావేశం సాఫీగా సాగింది. నియోజకవర్గంలో అప్రజాస్వా మిక పోకడలు కనిపిస్తున్నాయని అధికా0రం కోసం శ్రమించిన కార్యకర్తలను అడ్డుకోవడం సరైంది కాదని దేవరు ప్పుల మండల నాయకుడు పెద్ది కృష్ణమూర్తి పేర్కొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):** ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరాం సింగ్ కోరారు. సార్వత్రిక సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ రీజినల్ లేబర్ కమి షనర్ కు సోమవారం కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె నోటిస్ అందజేసినట్లు ఆయన వివరించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లు గా విభవించడం ద్వారా కార్మిక వర్గానికి అన్యాయం జరుగుతుందని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్లపై సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ హైమద్, టీఎస్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోస్, ఐఎఫ్టీయూ నాయకులు సీతారామయ్య, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు రాములు, ఎస్జీకేఎస్ రాష్ట్ర నాయకుడు అంబాలా మహేందర్, సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, ఎం దామోదర్ రెడ్డి, ఎస్ రవీందర్, బొల్లు మల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో నిర్వహించాలి

– సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



**బచ్చన్నపేట మే 5 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల లో నిర్ణయించాలని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయం లో రావుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తే కేవలం పదుల సంఖ్యలో మంజూరు ఇవ్వడం సరికాదని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలలో వారికి నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ గ్రామాలలో అర్హులైన వారికి ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇండ్ల నిర్మాణంలో అనేక కొర్రీలు పెడుతున్నారని కొర్రీలు పెట్టడం సబబు కాదని 60 గజాల్లోనే ఇల్లు కట్టుకోవాలని ఇంతకుముందు బేస్ మెట్లు కానీ పిల్లర్లు గాని పోసిన వారికి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కారని చెప్పడం సరికాదని ఇచ్చే ఐదు లక్షల రూపాయలు పేదలకు ఇవ్వకుండా ఇలా కఠిన నిబంధనలు అమలు చేయడం ఎంతవరకు సమంజసమని పేదలు గుడిసెలు పెంకుటిన్లు రేకుల ఇండ్లు ఉన్నవారు ఎలాంటి స్థలాలు జాగలు భూములు లేని వారు వితంతువులకు వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీలకతీతంగా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య. నాయకులు రామగళ్ళ అశోక్. కంత్రి ఐలయ్య. గంధ మల్ల మనోహర్. గుండా రవి. కొమ్ము శిరీష పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

– సహకార శాఖ నోడల్ ఆఫీసర్ ఈగ వెంకటేశ్వర్లు



**చెన్నారావుపేట, మే5 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని సహకార శాఖ నోడల్ ఆఫీసర్, చెన్నారావుపేట సొసైటీ ఇన్చార్జి అధికారి ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం చెన్నారావుపేట పాత సొసైటీ కార్యాలయం ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యం కొనుగోళ్లను వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని చూసుకొని తీసుకురా వాల న్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహ కులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ సీఈవో చిట్టె రవి, కొనుగోలు కేంద్రం ఇంచార్జి మహమ్మద్ సలీం, పాల్గొన్నారు.

## బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్



**వరంగల్ ఎంజీఎం, మే 5(జనంసాక్షి):** హనుమకొండలోని బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాల మరమత్తుల సంబంధ సమాచారం తో పాటు మరమత్తుల నిర్వహణ తీరు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేసిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ మాధవిలత డి ఈ శివానంద్ ఏ ఈ లు సంతోష్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల

**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):** ఎంసీపీఐయూ వ్యవస్థపాక నేత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి ఉత్సవాల పోస్టర్లను సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈసందర్భంగా ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మద్దికాయల ఓంకార్ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన కమ్యూనిస్టు అన్నారు. వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్నిదని, నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యావత్తు రాష్ట్ర ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపించిన గొప్ప వ్యక్తని అన్నారు. 1984లో ఎంసిపి ని స్థాపించి అంచలంచలుగా ఎదుగుతూ దేశవ్యాప్తంగా పార్టీని వ్యాప్తింపచేసి 2006లో ఏంసిపిఐయుగా ఏర్పరిచారని అన్నారు. 1999లో నాలుగు రాజకీయ పార్టీలను 14 కుల సంఘాలను ఏకం చేసి మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేశా రని, వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని తపించారని అన్నారు. ఆయన చరిత్ర అనిర్వచనియమైనదని, అజరమరమైనదని, తరాలైన మర్చి పోనిదని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి, కామెర పద్మ, దుర్గం రాజేశ్వరి, గొల్లపల్లి లింగన్న, రాంటెంకి దేవాజి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



**పాలకుర్తి మే 05 ,(జనంసాక్షి):** పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహిం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొనిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ ప్రముఖ నేతలు ప్రాచీన శైవ క్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, జనగామ జిల్లా అబ్జర్వ ర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్ శ్రీమతి కే. రవలి రెడ్డి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు తీర్థప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.

## మండల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక



**పాలకుర్తి మే 05 (జనంసాక్షి):** మండల సమైక్య నూతన పాలకవర్గం కార్యవర్గాన్ని మహిళా సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు, మండల సమైక్య నూతన అధ్యక్షురాలుగా చెన్నూరు గ్రామానికి చెందిన గునిగంటి భాగ్యలక్ష్మి, మండల కార్యదర్శిగా విసునూరు గ్రామానికి చెందిన బేజాడి సుమలత, కోశాధికారిగా పాలకుర్తి పట్టణానికి చెందిన అణుముల అనుష, లను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, ఏపి ఎం నరేందర్, సీసీలు వెంకటేశ్వర్లు, అనురాధ, శోభ, యాదగిరి, వెంకటయ్య, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చిన బుడగజంగం వాసులు



**ఖానాపూర్ రూరల్ 5 మే (జనంసాక్షి):** సుర్జాపూర్ గ్రామంలోని బుడగజంగం వాడాలో క్రిస్టియన్ మతం లోకి మారిన కొన్ని కుటుంబాలు వారు గతం లో ఉన్న హిందూ కులానికి సంబంధించిన సర్టిఫికెట్ తో సంక్షేమ పథకాలు పొందుతున్నారు అని,బుడగజంగం వాసులు,బజారాంగ్ధల్ కార్యకర్తలు సోమవారం స్థానిక తహశీల్దార్ కు మెమోరండ ను అందించారు. ఈ సందర్భంగా బుడగజంగం వాసులు మాట్లాడుతూ బుజంగం వాడాలో మతం మారిన కుటుంబాల కుల ధ్రువీకరణ పత్రాలు హిందువులకు సంబంధించినవి కాబట్టి వాటిని రద్దు చేసి మతం మార్చుకొని క్రిస్టియన్ మతంలోకి వెళ్లిన కుటుంబాల యొక్క కుల ధ్రువీకరణ పత్రాలు మార్చి వారికి అర్హత కలిగిన కుల ధ్రువీకరణ పత్రాన్ని అందించాలని అలాగే గతంలో ఉన్నటువంటి హిందూ మతానికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రంతో తీసుకున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను రికవరీ చేయాలని సుర్జాపూర్ బుడగ జంగం వాసులు ఎమ్మార్వో కు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడగజంగం వాసులు దుర్గ య్య ,ఆకుల సాయన్న,గంధం రాజు,కడమంచి లక్ష్మణ్,సునీల్,శివ ప్రసాద్, గంగాధర్,రవీందర్,జెట్టి వెంకటేష్,బజారాంగ్ధల్ కార్యకర్తలు కాశావేని ప్రణయ్,చంద్రశేఖర్, లోకేష్,రాజ శేఖర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన జిల్లా మాల సంక్షేమ సంగం నేతలు




**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల నూతన గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ ను సోమవారం ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, బొబ్బిలి సుధాకర్, పాశం రాఘవేంద్ర, మేదరి స్వామి,చిల్క చిన్నన్న పాల్గొన్నారు.

## జస్టిస్ ప్రియదర్శినికి ఘన నివాళి



**ఖానాపూర్ మే 05 (జనంసాక్షి):** తెలంగాణ హైకోర్టు జస్టిస్ ప్రియదర్శిని ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందింది. సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్ర రాజ్యం సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జస్టిస్ ప్రియదర్శిని కి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఖానాపూర్ కోర్టు ఏర్పాటులో ఆమె పోషించిన పాత్ర మరువలేనిదని ఆమె సేవలను బార్ అసోసియేషన్ సభ్యులు కోయాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు కిషోర్ కుమార్, కల్వకుంట్ల వినయ్, షేక్ అంజర్, సిలివేరి వేణు గోపాల్, భూమి రవికుమార్, ఎండి సలీం ఖాన్, ఎర్ర రవికుమార్, రాపల్లి రాజు యాదవ్‌లు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**స్టేషన్ ఘన్పూర్, మే 05 (జనంసాక్షి) :** గ్రామాల్లో నిర్వహించు భూ భారతి రెవెన్యూ సదస్సుల ను ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవా లని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నా రు. భూభారతి చట్టం అమలు నేపథ్యంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులో భాగంగా స్టేషన్ ఘన్పూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా మండలంలోని విశ్వ నాథపురం, కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరుగుతు న్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చినదరఖాస్తులను పరిశీలించి,సదరు దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు .అనంతరం రెవెన్యూ అధికారుల కు సదస్సు ల నిర్వహణ తీరు పైన కలెక్టర్ పలు సూచ నలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలపడంతో పా టు,వాటికిసంబంధించిన ఆధారాలనుకూడా దరఖాస్తు తో సమర్పిస్తే, అట్టి సమస్యలు సత్వరంగా పరిష్కరిం చేందుకు సులభమవుతుందన్నారు. ఆధారాలతో దరఖాస్తు సమర్పించి సమస్యల సత్వర పరిష్కారానికి సహకరించాలని అన్నారు.అనంతరం ఘనపూర్, విశ్వనాథపురం లో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు పరిశీలించారు. తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. తేమశాతం వచ్చిన ఏఒక్క ధాన్యం గింజకూడా కేంద్రాల్లో ఉండకుడదని, కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు. ఒపీఎంఎస్‌లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని,హనుమాన్ నాయక్,ఆర్డీవో డి ఎస్ వెంకన్న, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ఐ లు సతీష్, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి నర్మదా, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.


# అధైర్య పడవద్దు అండగా ఉంటా

– బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి):** వడగళ్ళ వాన బాధిత ప్రజలు, రైతులు అధైర్య పడవద్దని మీకు అండగా నేనుంటానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ భరోసా ఇచ్చారు. సోమవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో వడగళ్ళ వాన ద్వారా, పెద్ద గాలి దుమారం వల్ల నష్టపోయిన బాధిత రైతులను, కుటుంబాలను ఆయన పరామర్శించారు. నెన్నెల మండలంలోని గంగరాం, ఆవడం, చిత్తపూర్, నెన్నెల, కొత్తగూడెం గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలను కలిశారు. ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు నేలమట్టం అయిన ఇళ్లను, విరిగిన మామిడి తోటలను, నష్టపోయిన వరి పంటలను పరిశీలించారు. అకాల ప్రకృతి విపత్తు వల్ల నష్ట పోయిన బాధితులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పంట నష్టం అంచనా వేస్తున్నారని, పంట నష్టం అంచనా ప్రకారం ప్రభుత్వానికి నివేదిక పంపించి, ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బాధితులు ఎవరు కూడా బాధ పడవద్దని బాధితులకు సహాయం అందించే పూచి నాదని బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతరం నెన్నెల కొత్తగూడెం గ్రామానికి చెందిన దుర్గం బాలస్వామి ట్రాక్టర్ బోల్తా పడి అకాల మరణం చెందడంతో బాలస్వామి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. బాలస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నెన్నెల తాజా మాజీ ఉప సర్పంచ్ పుప్పాల అంజన్న మాతృమూర్తి పుప్పాల తార ఇటీవల కురిసిన వడగళ్ళ వానకు ఇంటి పైకప్పు కూలి గాయాలు కావడంతో అంజన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెన్నెల శంకర్ గౌడ్ హొటల్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ బజ్జీలు వేసి ప్రచారం చేసిన విషయం విధితమే కాగా హొటల్ యజమాని భార్య గడ్డం లావణ్య ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి లావణ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, తహ సల్దార్ మహేంద్రనాథ్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి తాజామాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, నాయకులు తోట శ్రీనివాస్, చెన్నోజు శంకరయ్య, సింగతి తిరుపతి, జాడి రాజ్ కుమార్, మహ్మద్ జలీల్, కిషన్ రెడ్డి, జలంపల్లి భీష్మయ్య, గురునాదం మల్లగౌడ్, గోలేటి సంధ్యారాణి,కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**నల్లబెల్లి, మే 05 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కు చెందిన వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా దేశాలకు చెందిన వలసదారులు అక్రమంగా నివాసముంటు పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలను చూపించి ప్రభుత్వ సేవలను పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తుల వల్ల రాష్ట్ర భద్రతకు ముప్పు కలిగే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. అందువలన అక్రమ వలసదారులను గుర్తించి తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి మచ్చి నాగరాజు, కోశాధికారి మురికి మనోహర్, జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి గౌడ్, వల్లే పర్వతాలు, నాగపురి సాగర్ గౌడ్, కొనుకటి సుధాకర్, ఈర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశద్రోహుల్ని భారత్ నుండి తరిమి కొట్టండి

– తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన శ్రీనివాస్ యాదవ్



**కడెం:మే 5(జనంసాక్షి):** పాకిస్తాన్ , బంగ్లాదేశ్ మరియు ఇతర శత్రు దేశాల నుండి భారతదేశం లోకి అక్రమంగా చొరబడి భారతదేశంలో ఉంటూ దేశ సంపదను తింటూ దేశానికి వెన్నుపోటు పొడుస్తున్న రోహింగ్యాలను గుర్తించి భారతదేశం నుండి వెంటనే వేలేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని , అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉంటు పనిచేస్తూ నివసించి దేశాన్ని నాశనం చేద్దాం అనుకుంటున్న దేశద్రోహుల్ని వెంటనే గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపించాలని కడెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మండల తహసిల్దార్ గారికి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రవీణ్, నల్లగొండ కృష్ణ, రమణారెడ్డి, భూమన్న, శ్రీను, శ్రీరామ్, కొండయ్య, ముక్కెర గంగాధర్, ధీరజ్, రాజేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయ రంగాల్లో రాణించాలి

**– ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్**



**పాలకుర్తి, మే 04 (జనంసాక్షి):** ఆర్య వైశ్యులు సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్ లో ఆర్యవైశ్య సంఘం మండల కమిటీతో పాటు పట్టణ కమిటీ, మహిళా విభాగం, యూత్ విభాగాలతో ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపార రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు రాజకీయ రంగంపై దృష్టి పెట్టాలని తెలిపారు. పేద ఆర్య వైశ్యులను ఆదుకునేందుకు ఐక్యంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమాలతో ఆర్యవైశ్య సంఘానికి ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఆర్యవైశ్యులందరినీ చైతన్యం చేయాల్సిన సమయం ఆసన్నమైందనరు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ సంఘం, అనుబంధ సంఘాలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా చారగుండ్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా తమ్మి రాంబాబు, కోశాధికారిగా వనమాల శ్రీనివాస్, అదనపు కార్యదర్శిగా పబ్బ సంతోష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులుగా రాపాక రఘు, ప్రధాన కార్యదర్శిగా నంగునూరు మహేష్, కోశాధికారిగా రాపాక అనిల్, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా బోనగిరి రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా బొగ్గారపు దీక్షిత, కోశాధికారిగా నాగమల్ల వనిత, ఆర్యవైశ్య సంఘం యూత్ విభాగం మండల అధ్యక్షునిగా చాంగొండ్ల శివ, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి అఖిల్, కోశాధికారిగా పట్టురి రాకేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు మా శెట్టి ఉపేందర్, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాదంశెట్టి వరూధిని, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి బోనగిరి కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మారం శ్రీనివాస్, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెతుకు రాజు, నంగునూరు సోమన్న, దర్దేపల్లి మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు బోనగిరి సాగర్, రాపాక వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగమల్ల సోమేశ్వర్, చీదర జగదీష్, రాపాక సత్యనారా యణ, తమ్మి కృష్ణమూర్తి, చారగొండ్ల రవి, రత్నాకర్, శ్రీనివాస్, తమ్మి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# వల్లెంకుంట ఇసుక క్వారీలో నయా దందా

- గత ఏడాది ఇసుక అమ్ముతున్నామంటూ బుకాయింపు
- ఇప్పుడే క్వారీలోకి వేస్తున్న రోడ్డు
- లారీల వద్ద వసూళ్లు?





**మల్హర్, మే 05(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని వల్లెంకుంట (అడవి సోమనపల్లి) ఇసుక క్వారీలో నయా దందా కొనసాగుతుంది. గత ఏడాది పాత ఇసుక క్వారీలో ఇసుక మిగిలిందంటూ అమ్మకాలు చేపడుతున్నారు. ఇందులో పెద్దపెల్లి జిల్లా అడవి సోమన్ పల్లి క్వారీ ఇసుకను వలేకుంట పేరు మీద అమ్మకాలు చేపడుతున్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ దందా గత 15 రోజుల నుంచి కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది చాలదా అంటూ లారీల వద్ద నుండి లోడింగ్ కోసం అదనంగా రూపాయల 2000 వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు ఆరోపించారు. ఈ క్వారీలో ఈ ఏడాది జనవరిలోనే డంపింగ్ ప్రారంభించినట్లు అధికార రికార్డులో తెలుపుతూ ఉండగా ఇసుక తీసేందుకు ఇప్పుడే క్వారీలో రోడ్డు వేయడం గమనార్హం. ఈ క్వారీ భూపాలపల్లి జిల్లాలో ఉండగా నిర్వహణ పెద్దపల్లి నుంచి కొనసాగుతూ ఉండడంతోనే ఇలాంటి అక్ర మాలు జరుగుతున్నాయని పలువురు బహిరం గంగానే ఆరోపిస్తున్నారు. ఈ క్వారీలో విచారణ చేపడితే మరిన్ని విషయాలు బయటకు రానున్నాయి. అలాగే ఈ క్వారీలో రోడ్డు వేసేందుకు పక్కనే ఉన్న అటవీ భూమి నుంచి ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.అధికారులు ఇకనైనా తగిన చర్యలుతీసుకోవాలి పలువురు కోరుచున్నారు.

# ఉద్యమాలకు..పోరాటాలకు కేంద్ర బిందువుగా కొనసాగుతున్న సీపీఐ పార్టీ





**– సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

**మే05 (జనంసాక్షి):** మావోయిస్టులది సామాజిక ఎజెండా అనే అభిప్రాయాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి వెల్లడించారు. మండలంలోని ముల్కనూర్‌లో సిపిఐ 8 వ మండల మహాసభ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మావోయిస్టుల కార్యకలాపాల వెనుక ఒక సామాజిక ఎజెండా ఉందని, సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉందని, అది అందరికీ అందాలి, చెందాలి అనే ఆరాటం, పోరాటమే మావోయిస్టులది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధ పద్ధతులను పాటిస్తూ, అనేక ఉల్లంఘనలకు పాల్పడుతుందని అన్నారు. హోం శాఖ మంత్రి అమిత్ షా మార్క్సిజం అంత చూస్తానని అనడం సరి కాదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలి మంటల కేకల ఆర్తనాథమే మార్క్సిజమని అన్నారు. అణిచివేతకు గురైన అణగారిన వర్గాలకు అండగా మార్క్సిజం ఉంటుందని అన్నారు. టెర్రరిజాన్ని తుడిచిపెట్టినప్పుడే ప్రపంచ శాంతి ఏర్పడుతుందని అన్నారు. ఈ విషయంలో పాకిస్తాన్ రియలైజ్ కావాలని అన్నారు. ఉగ్రవాద ఊరుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. బండి సంజయ్ మాట తీరు రాజ్యాంగ విరుద్ధమని, ముందుగా రాజ్యాంగాన్ని చదువుకొని మాట్లాడాలని హితవు పలికారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బండి సంజయ్ ది ఉగ్రవాదుల భాష అని అన్నారు. రాజ్యాంగంలో కాల్ చేస్తాం ఏరేస్తాం అనే మాటలు రాజ్యాంగ ఉల్లంఘనే అని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరపడం పరిష్కారానికి మార్గం అన్నారు. ఎంతటి సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారం అవుతుందని అన్నారు. ఈరోజు కార్యక్రమానికి కొంగల రామచంద్రారెడ్డి మంచాల రమ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆదరి శ్రీనివాస్,మంచాల రమాదేవి,కొంగల రామచంద్రారెడ్డి, సుంచు కుమారస్వామి, ఊటుకూరు రాములు, కర్రి లక్ష్మణ్, ఆదరి రమేష్,జుర్రు సంపత్, సంజీవరెడ్డి,గౌర్రె బాబు, మార్పు కృష్ణారెడ్డి, టేకుమట్ల కుమారస్వామి, మమత,రాధిక, పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం

**– జాడి రాజేందర్, చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి**



**చెన్నూర్ రూరల్ మే 5 (జనంసాక్షి):** తమ తోటి యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రాజేందర్ నానమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చెన్నూరు సీఐ దేవేందర్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ, చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని, తోటి మిత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల సహకారంతో చలివేం ద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు అమ్మ అశోక్ జన్మదినం సందర్భంగా 15 మంది రక్తదానం



**శాయంపేట, మే 5 (జనంసాక్షి):** శాయంపేట మండలం పెద్దకోడ పాక గ్రామానికి చెందినసామాజిక సేవకుడు ,తెలంగాణ ఉద్యమకారుడు అమ్మ అశోక్ జన్మదినాన్ని పురస్కరించుకొని పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది మిత్రులు రక్తదానం చేయడం జరిగింది. అమ్మ అశోక్ మరిన్ని సేవలు ప్రజలకు చేయాలని వారుఅన్నారు.ఈ కార్యక్రమంలో చిట్టి శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, మూల మనోజ్, కుక్కల రాజు, అబ్బో తిరుపతిరెడ్డి, చంద విజేందర్, నితీష్, చిలువేరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను పంపించాలి

**– తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేత**



**పాలకుర్తి, మే 05(జనంసాక్షి):** భారతదేశంలోకి అక్రమంగా చొచ్చు కొని వచ్చిన పాకిస్తాన్, బంగ్లాదేశ్ వలసదారులను చెందిన వారిని వెంటనే పంపించాలని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ నాగేశ్వరాచారికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడారు. భారత పౌరసత్వం లేకుండానే పాకిస్తాన్, బంగ్లాదేశ్ కు చెంది న కొంత మంది మండలంలో ఉన్నారని వారిని అధికారులు గుర్తించి పంపిం చాలని కోరారు. స్థానికుల సహాయంతో తప్పుడు పత్రాలు సమర్పించి ఆధార్, రేషన్ కార్డులు కూడా కలిగి ఉన్నారని ఈ విషయంపై అధికారులు విచారణ జర పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కడుదుల నిరంజన్రెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, మారం రవికుమార్, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పబ్బా సంతోష్, మామిండ్ల వెంకన్న, నజీర్, మహేష్ ఉన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా పూర్వ మోడల్ స్కూల్ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు



**చెన్నారావుపేట, మే 5 (జనంసాక్షి):** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ ట్రైనర్ గా అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో పూర్వ తెలుగు అధ్యాపకుడిగా పనిచేసిన పరచ వెంకటేశ్వర్లును గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్, లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వెంకటేశ్వర్లు సేవలను వినియో గించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98 శాతం స్కిల్ అచీవర్ గా గుర్తించామని పేర్కొంటూ ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.

# అంతర్జాతీయ వేదికపై తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు







**- హైదరాబాద్‌లో మే 7 నుంచి 31 వరకు వేడుకగా పోటీలు**

**ములుగు ప్రతినిధి,మే 05(జనంసాక్షి):**"ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే!" అనే స్లోగన్ తో ఈ ఈవెంట్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవనుంది. సుమారు 120 దేశాల నుండి కంటెస్టెంట్ లు ఈ మేగా ఈవెంట్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక ఆకర్షణలు, మెడికల్, సేఫ్టీ టూరిజం, తెలంగాణ గ్రోత్ స్టోరీ , ఇతర ప్రత్యేకతలు ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక థీమ్స్ , టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించారు.మిస్ వరల్డ్ 2025 బి కార్యక్రమం ప్రయాణ ప్రణాళికలు, వేదిక 12.05.2025:బుద్ధిష్ట ఆధ్యాత్మిక పర్యటన ఈ వేడుకలలో భాగంగా నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును, బుద్ధిష్ట్ థీమ్ పార్కును ప్రపంచానికి తెలియజేసేలా బుద్ధిష్ట ఆధ్యాత్మిక పర్యటన చేపడతారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే యువతులు బుద్ధవనం ప్రాజెక్టును మే 12న సందర్శిస్తారు. 12.05.2025:హైదరాబాద్ హెరిటేజ్ వాక్ హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్ , లాడ్ బజార్ లలో "హెరిటేజ్ వాక్ " నిర్వహిస్తారు. 13.05.2025: చౌమల్ల ప్యాలెస్ సందర్శన హైదరాబాద్ కే తలమానికంగా నిలుస్తున్న ప్యాలెస్ను సందర్శిస్తారు. అక్కడ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ను తిలకిస్తారు. 14.05.2025: వరంగల్ హెరిటేజ్ సందర్శన గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు. 14.05.2025: రామప్ప ఆలయ సందర్శన గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యం ను తిలకిస్తారు. 15.05.2025: యాదగిరి గుట్ట ఆలయ సందర్శన గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. 15.05.2025: హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16.05.2025: మెడికల్ టూరిజం పై పరిచయం లి వివిధ దేశాల నుండి రోగులను ఆకర్షించే ఉద్దేశ్యంతో మెడికల్ టూరిజం ను చేపడతారు. హైదరాబాద్ లోని AIG హాస్పిటల్ లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్ కు గ్రూప్ బి1 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హాజరవుతారు. హైదరాబాద్ లోని ఆధునిక ఆస్పత్రుల ప్రత్యేకతలను కాంటెస్టెంట్ లకు వివరిస్తారు. 16.05.2025: పిల్లల మర్రి వృక్ష సందర్శన గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 16.05.2025: ఎక్స్పీరియం ఎకో పార్క్ సందర్శన గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లు సాయంత్రం హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియన్ ఎకో పార్కును సందర్శిస్తారు. 17.05.2025: మిస్ వరల్డ్ ఆటల తుది పోటీలు మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీలలో పాల్గొంటారు. 17.05.2025: రామోజీ ఫిలిం సిటీ సందర్శన ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లు సందర్శిస్తారు. 18.05.2025: సేఫ్టీ టూరిజం మిస్ వరల్డ్ కాంటెస్టెంట్‌లలు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్ ను పరిశీలిస్తారు. 18.05.2025: సచివాలయ సందర్శన మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే బి ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు. 20.05.2025 , 21.05.2025: కాంటినెంటల్ ఫినాలే మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లను కాంటినెంటల్ క్లస్టర్ ఆధారంగా స్ట్రీమ్ లైన్ చేసేందుకు రీజియన్ బి స్పెసిఫిక్ ఫాస్ట్ బి ట్రాక్ సెలెక్షన్స్ నిర్వహిస్తారు. 20.05.2025 లేదా 21.05.2025: ఐపీఎల్ మ్యాచ్ కు హాజరు ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కు గ్రూప్‌బి1 కంటెస్టెంట్లు హాజరవుతారు. 21.05.2025: తెలంగాణ కళాకారుల చే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ గ్రూప్‌బి2 కంటెస్టెంట్లు శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. 22.05.2025: మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు. 23.05.2025: H2H ఛాలెంజ్ ఫినాలే హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు. 24.05.2025: మిస్ వరల్డ్ టాప్ మోడల్ , ఫ్యాషన్ ఫినాలే , జ్యువెలరీ/ పెర్ల్ గది షో మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ ఫినాలే లో పాల్గొంటారు. 26.05.2025: బ్యూటీ విత్ ప్యాషన్ బ్యూటీ విత్ ప్యాషన్ లో కాంటెస్టెంట్ లు పాల్గొంటారు. 31.05.2025: మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే లోకాంటెస్టెంట్ లు పాల్గొంటారు.

## గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి






**- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిటిఏ చిత్ర మిశ్రా**

**ఏటూరునాగారం,మే05(జనంసాక్షి):** సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజనదర్బార్‌లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (14) దరఖాస్తులు ఐటీడీఏ పిఓ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై పోచమ్ డిప్యూటీ డైరెక్టర్ ఐటిడిఏ, అనిల్ డిటి ఎస్డిసి టీ డబ్ల్యూ, వైవి కిరణ్ కృష్ణ రావు ఏవో డిడిటీడబ్ల్యూ,వి శ్రీనివాస్ మేనేజర్ ఐటిడిఏ, ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ, ఈ ప్రభాకర్ ఎస్పీడీసీఏల్ ఐటిడిఏ, మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

## ప్రగతి విద్యాని కేతన్ పాఠశాలలో ఉచిత ప్రవేశానికి ప్రవేశ పరీక్ష

**ఏటూరునాగారం,మే05(జనంసాక్షి):** స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రగతి విద్యా నికేతన్ హైదరా బాద్ పాఠ శాలలో ఉచిత ప్రవేశం కొరకు టాలెంట్ టెస్టును సోమ వారం పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ మరియు టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహి ంచడం జరిగినది. హైదరాబాద్ లోని ప్రగతి విద్యానికేతన్ పాఠశాల అడ్మిషన్ కోసం నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారు రాష్ట్ర స్థాయిలో ప్రతి గ్రామం నుంచి ఒక విద్యార్థి కి ఉచిత విద్య అందించాలని లక్ష్యంతో టెస్ట్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయడం జరుగు తుందని అలాగే తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియ జేశారు.



ప్రశ్నాపత్రాన్ని ఏటూరునాగారం మండల విద్యా శాఖ అధికారి కె.మల్ల య్య, జడ్పీహెచ్ఎస్ ఏటూరునాగారం ప్రధా నోపాధ్యాయులు వాసం సాంబశివరావు విద్యార్థు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ప్రోగ్రెస్‌ట్ర స్ట్ అబ్జర్వర్ మురళీకృష్ణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షు లు పోడెం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి, కోశాధికారి వెంకటస్వామి, కార్యదర్శి కె చెంచయ్య, ఎస్ఎ ఫ్ఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి, జిల్లా అధ్య క్షుడు రవితేజ, ఉపాధ్యాయులు కోరం సత్య రావు, ఈశాన్ లింగమూర్తి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ప్రజలు ఉంటే వీసాలు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి




**- బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

**ములుగు ప్రతినిధి,మే 05(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ, భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. పాకిస్తాన్ మద్దతు తో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల ఏప్రిల్ 22న కాశ్మీర్లో ప్రహల్గాం ప్రాంతంలో కృరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న విషయం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. ఈ చర్యల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు లేదా దేశాలు తప్పించుకోలేవని మోడీ స్పష్టం చేశారు. ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయవాదులు అందరిని వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ కి చెప్పడం జరిగింది. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన ,తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా ములుగు జిల్లా కలెక్టర్ జాబితా తయారు చేయాలి అని సూచించారు. అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకొని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుకూలంగా స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటారని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఇది ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని భద్రత సమస్యలను ముందే గుర్తించిన సమర్థవంతంగా పరిష్కరించడంతో సహాయపడు తుందని మేము ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్, బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవి రెడ్డి, గాదం కుమార్, దండిగా వెంకన్న, ఎల్కతుర్తి శ్రీహరి, మండల నాయకులు ఏరువా పాపిరెడ్డి, వేల్పుకొండ రఘువీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కూలిన పిల్లర్‌ను చూపి నీళ్లెండబెతున్నరు



నీటిపై ఆశలు పెట్టుకోవద్దని అన్నారు. ఎన్ ఎస్ డి ఎ రిపోర్టులో ఎక్కడ కూడా సుందిళ్ల అన్నారం బ్యారేజీలలో నీటిని ఆపాలని చెప్పలేదన్నారు. అయినా కూడా ఈ మూడు బ్యారేజీలు కూలాయని ప్రచారం చేస్తూ కెసిఆర్ కు వచ్చిన పేరును భరించలేక దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు. రివర్స్ పంపింగ్ విధానంలో సాగునీటికి నీటిని అందించాలనే లక్ష్యంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఉత్తమ ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది అని అన్నారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, రాష్ట్ర వనరులు పెరగాలంటే ఇటువంటి ప్రాజెక్టులు అవసరమని అన్నారు.అట్లాంటి కాళేశ్వరం ప్రాజెక్ట్ కు వస్తున్న గుర్తింపును ఓర్వలేక, ప్రజల నాయకుడు కేసీఆర్ ను ఎలా అయినా నిందించాలని కాంగ్రెస్ నేతలు ఇటువంటి ప్రచారాన్ని మొదలు పెట్టారని అన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ దార్శనికతకు దేశం మొత్తం అభినందనలు తెలిపారని కానీ మన రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు మాత్రం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ, ప్రాజెక్టులో పని చేసిన అధికారులను వేధిస్తూ తమ నియంతృత్వ పోకడలను మరోసారి వెల్లడించుకుంటున్నారని అన్నారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నిర్మించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల కొన్ని వేల ఎకరాల భూములలో పంటలు పండాయని, చెరువులు ఎప్పుడూ నిండుకుండల కనిపించేవని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువులు ఎండిపోయి, పంటలు పండించలేక రైతులు అవస్థలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టుపై చేస్తున్న అవాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పాలని, అలాగే మంత్రుల అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ కుట్రలను ఛేదిద్దాం అని వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేద్దాం అన్నారు.నిజం గడప దాటే లోపే అబద్ధం ప్రపంచమంతా చుట్టివస్తుందట..కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కేసీఆర్ చరిత్ర పుటలో నిలిచిపోతారని,రైతుల, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాదని కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రానిదన్నట్లు చూపే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ కుట్రలను,వాస్తవాలను ప్రజలకు తెలియచెప్పాలని పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మంథని, చెన్నూరు, భూపాలపల్లి, రామగుండం, బెల్లంపల్లి, మంచిర్యాల ల నుండి విచ్చేసిన పార్టీ కార్యకర్తలు ,నాయకులు, భూపాలపల్లి జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని, జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ వసంత తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే 'భూభారతి'

గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్య లేని మండలం గా వర్ధన్నపేటను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండలంలోని 12 రెవిన్యూ గ్రామాల్లో ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ మేరకు రెండు బృందాల ద్వారా సదస్సుల్లో రైతులు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయం లోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్కరించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు.

హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద

అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి**

**మహబూబాబాద్ బ్యూరో,మే 05(జనం సాక్షి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు.గార్ల మండలం చిన్న బంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్



పనికి ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 14, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు, స్వీట్ షాపులపై ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ దాడులు

**వరంగల్ ఎంజీఎం, మే 5(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ గారి ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీషికలతో కూడిన బృందం హనుమకొండ పట్టణంలో గల ఫుడ్ ఆన్ ఫైర్, ల్యాండ్ మార్క్ రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ల నందు వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, మురికితో దుర్వాసన కలిగిన రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, మరియు సుమారు 45వేల రూపాయల విలువ కలిగిన 32 కిలోల నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్ కాలం చెల్లిన ఐస్ క్రీములు, పాల ప్యాకెట్లు, మసాలాపొడులు,లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన కార్న్,కొబ్బరి పొడి మరియు ఇతర ఆహార ముడి సరుకులు, ఫంగస్ తో కూడుకున్న కాలీఫ్లవర్,క్యాబేజీ వంటి కూరగాయలను, గుర్తించడం, బిర్యానీ మరియు ఇతర ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో మోతాదును మించి హానికర రసాయనాలతో కూడిన రంగులను వాడటం,హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్ ఎస్ ఎస్ 2006,చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరించారు.

# ప్రైవేటు ఆస్పత్రుల తనిఖీ

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**

**మహబూబాబాద్ బ్యూరో,మే 05(జనం సాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణం లోని పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా



గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.